# ఆగష్టు మాసం లో ఉద్యాన పంటలలో చేయవలసిన పనులు

## కూరగాయ పంటలు :

వంగ, బెండ పంటలలోమొవ్వు, కాయతొలుచు పురుగు నివారణకు, వాడిపోయిన,బలహీనమైన కొమ్మలను తుంచి, పుచ్చుకాయలను ఏరి నాశనం చేయాలి. ప్రొఫెనోఫాస్ 2 మీ.లీ. లేదా సైపర్ మెత్రిన్ 1 మి.లీ. 1 లీటర్ నీటిలో కలిపి రెండు సార్లు 10 రోజుల వ్యవధిలో కాయలు కోసిన తర్వాత పిచికారి చేయాలి.

క్యాబేజీ,కాలీఫ్లవర్ పంటలలో నారును పోసుకొనే సమయం ఆసన్నమైనది. పాలిహౌస్ లో సాగు చేసుకొనే వారు క్యాప్సికమ్ ను వెంటనే నాటుకోవచ్చు.

**ఉల్లి:** ఉల్లిలో 30 సెం.మీ. ఎడంగా బోదెలు చేసి, బోదెకు రెండు వైపులా 10 సెం. మీ. ఎడంలో నాటుకోవాలి. 10 లీ. నీటిలో 20 మి.లీ. మలాథియాన్ +10 గ్రా. కార్బెండాజిమ్ కలిపిన ద్రావణంలో 20 నిమిషాలు నారును ముంచి, నాటితే చీడపీడల ఉధృతి తగ్గుతుంది. వానాకాలం లో ఆగష్టు నెలలో మొదటి 15 రోజుల్లో, రబీలో డిసెంబరు మొదటిపక్షంలో నాటుకోవడం వలన మంచి దిగుబడులు వస్తాయి.

**మునగ**: మునగ ఎకరానికి 250 గ్రా. గింజలను పాలిథీన్ సంచులలో లేదా నేరుగా పొలంలో విత్తుకోవచ్చును. పాలిథీన్ సంచులలో విత్తిన విత్తనాలను 35-40 రోజుల తర్వాత ప్రధాన పొలంలో నాటుకోవాలి. విత్తనాలు మొలకెత్తడానికి 10-15 రోజుల సమయం పడుతుంది.

**చేమగడ్డ:** చేమగడ్డలో వర్షాలు అధికమై గాలిలో తేమ అధికంగా ఉన్నప్పుడు ఆకుమచ్చ తెగులు త్వరగా వృద్ధి చెంది, ఎక్కువ నష్టాన్ని కలుగజేస్తుంది. దీని నివారణకు మాంకోజెబ్ 2.5గ్రా. లేదా కార్బెండాజిమ్ 1 గ్రా. 1 లీటర్ నీటికి కలిపి 10 రోజుల వ్యవధితో 2 సార్లు పిచికారి చేయాలి.

**కంద:** కందకు ఆగష్టు రెండో పక్షంలో (80 రోజులకు) రెండో దఫా 33 కిలోల నత్రజని, 33 కిలోల పొటాష్ ఎరువులు (72 కిలోల యూరియా, 55 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ )వేయాలి. అన్నబేధి 5 గ్రా ., నిమ్మ ఉప్పు 1 గ్రా., జింకు సల్ఫేట్ 3గ్రా., మెగ్నిషియం సల్ఫేట్ 3గ్రా., బోరాన్ 3 గ్రా., చొప్పున లీటరు నీటికి కలిపి అవసరాన్ని బట్టి 10 రోజుల వ్యవదిలో 2 నుంచి 3 సార్లు పంట పై పిచికారి చేయాలి.

## పండ్ల తోటలు

**మామిడి:** మామిడి తోట పాదుల్లో కలుపు మొక్కలు లేకుండా చూసుకోవాలి. ఆకు జల్లెడగూడు కట్టు పురుగు కనిపిస్తే గూళ్లను నాశనం చేసి క్వినాల్ ఫాస్ 2 మి. లీ. లేదా మోనోక్రోటోఫాస్ 2 మి.లీ. 1 లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలి. లేత ఆకులు తినే ఆకుతేలు, బూడిద రంగులో ఉండే ముక్కుపురుగు, లేత ఆకుల నుంచి రసం పీల్చే తేనేమంచు పురుగు, ఆకులను కత్తిరించే పెంకు పురుగు, రెమ్మతొలిచే పురుగు, ఆకుతొలిచే పురుగుల ఉధృతిని గమనించి నివారణ చర్యలు చేపట్టాలి.

**అరటి:** అరటి తోటల్లో కలుపుమొక్కలు లేకుండా జాగ్రత్తపడాలి. తల్లి మొక్క చుట్టూ ఉన్న పిలకలను ఎప్పటికప్పుడు కోసి వేయాలి. ఆకుమచ్చ తెగులు కనిపిస్తే డైథేన్ -ఎం -45 2.5 గ్రా. 1 లీటర్ నీటికి కలిపి 2 లేక 3 సార్లు 25 రోజుల వ్యవధితో పిచికారి చేయాలి.

**చీనీ,నిమ్మ:** చీనీ,నిమ్మలోఎండుకొమ్మలను కత్తిరించి 1 శాతం భోర్డో మిశ్రమాన్ని పిచికారి చేయాలి. సూక్ష్మ పోషకాల మిశ్రమాన్ని లేత ఆకులపై పిచికారి చేయాలి. మంగు నల్లి నివారణకు లీటర్ నీటికి 3 గ్రా. నీటిలో కరిగే గంధకంను గోలికాయ దశలో ఒకసారి , 20 రోజుల తర్వాత పిచికారి చేయాలి. కాండం మొదల్లో నీరు నిల్వకుండా చూసుకోవాలి. కందెన మచ్చ తెగులు(గ్రీన్ స్పాట్) నివారణకు ప్రోపికొనజోల్ 1 మి.లీ. 1 లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి.

**జామ:** జామ లో ఎండు తెగులు ఆశించిన చెట్లకు 1 గ్రా. కార్బెండాజిమ్ లేదా 3 గ్రా. కాపర్ఆక్సీక్లోరైడ్ చొప్పున 1 లీటర్ నీటికి కలిపిన మందు ద్రావణాన్ని చెట్ల మొదట పాదుల్లో పోయాలి. పశువుల ఎరువుతో పాటు ఒక్కొక్క మొక్కకు 250 గ్రా. వేపపిండి + నులిపురుగుల గుడ్లను ఆశించి నష్టపరిచే పాసిలోమైసెస్ లిలేసినస్ సిలెంద్రమ్ 25 గ్రా. లేదా కార్బోఫ్యూరాన్ గుళికలు 60 గ్రా. చొప్పున వేయాలి.

**సపోటా:** సపోటాకు అవసరాన్ని బట్టి నీటి తడులు ఇవ్వాలి. పూత మొదలయ్యే టప్పుడు మొగ్గ తొలుచు పురుగు నివారణకు వేపగింజల కషాయం 5 శాతం లేదా వేప నూనెను 5 మి. లీ./ 1 లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి.

**బొప్పాయి:** బొప్పాయి లో సూక్ష్మధాతు లోప నివారణకు లీటర్ నీటికి 2.5 గ్రా. జింక్ సల్ఫేట్ +1 గ్రా. బోరాక్స్ కలిపి ఆకులపై పిచికారి చేయాలి. పండు ఈగ నివారణకు మిథైల్ యూజినాల్ ఎరలను ఎకరానికి 4-5 చొప్పున అమర్చాలి.

**సీతాఫలం:** సీతాఫలం లో పిండి నల్లి నివారంకు 1 మి. లీ. పాస్ఫామిడాన్ లేదా డైక్లోరోవాస్ లేదా 1 గ్రా. ఎసిఫేట్ 1 లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలి.

**ద్రాక్ష :** ద్రాక్ష తోటల్లో పక్షి కన్ను, బూడిద తెగులు కనిపించిన వెంటనే డైఫేమ్ కొనజోల్ 25 శాతం ఇ.సి. 0.6 మి. లీ. 1 లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి.

## ఆయిల్ పామ్

ఆయిల్ పామ్ లో మూడోవ దఫా ఎరువులు  చెట్టు ఒక్కంటికి  యూరియా : 650 గ్రా.+ ఎంఒపి 500  గ్రా. + ఎస్ ఎస్ పి : 1 కేజి. లేదా  ఎకరానికి యూరియా : 5 కే.జి. +డి.ఏ.పి. 3 కే.జి.+ఏం. ఓ. పి.5 కే.జి. తో ఫెర్టిగేషన్ చెయ్యాలి.

సూక్ష్మదాతు మూలకాలైన  మెగ్నీషియం సల్ఫేట్ :250 గ్రా. + బోరాక్స్  50గ్రా.  ఒకొక్క మొక్కకి వేయాలి.

కొట్టేసిన మట్టలను ముక్కలు చేసి  చెట్టు చుట్టు ఆచ్చాదనం చేయుట, మగ గెలలు కొట్టేసి ముక్కలు చేసి మొక్కల పాదుల్లో వెయ్యాలి.

కలుపు ఎక్కువగా ఉన్నందున గ్లైఫొసెట్  కలుపు మందు 6 ఏం.ఎల్ / లీటర్ .నీటికి కలిపి పిచికారి చేయాలి.

పక్వానికి వచ్చిన గెలలు పదునైన అల్యూమినియం కడ్డీ కల్గిన కత్తితో కొయ్యాలి. మాసంలో 15 రోజులకు ఒకసారి   లేదా రెండు సార్లు వేయాలి.

# పూలతోటలు

**గులాబీ:** తోటల్లో వచ్చే నల్లమచ్చ, ఆకుతినే పురుగు నివారణకు, మచ్చలు ఆశించిన ఆకులను తీసివేసి కార్బెండాజిమ్ 1 గ్రా. + మోనోక్రోటోపాస్ 1.6 మీ.లీ. 1  లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**చామంతి:** చామంతి లో నీరు నిలు వ ఉండకుండా చూడాలి. మట్టిని ఎగదోసి పైపాటుగా ఎరువును వేయాలి.

# సుగంధ ద్రవ్య పంటలు

**పసుపు:** పసుపులో కలుపుతీత, అంతరకృషి చేపట్టాలి. విత్తిన 30 రోజులకు మొదటి దఫా నత్రజని ఎరువు యూరియా రూపంలో ఎకరానికి 50 కిలోలు అదే మోతాదు  వేపపిండి తో కలిపి వేయాలి. అధిక తేమ శాతం వల్ల వచ్చే ఇనుపధాతు లోప సవరణకు 10 లీటర్లు నీటికి 50 గ్రా. ఫెర్రస్  సల్ఫేట్ లేదా  100 గ్రా. అన్నబేదితో పాటు 5 గ్రా. నిమ్మ ఉప్పు కల్లిపి 15 రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారి చేయాలి. ఆకులు ముదురు, లేత ఆకుపచ్చ చారలతో కనిపించినప్పుడు జింకు లోపంగా గుర్తించి లీటరు నీటికి 5గ్రా. జింకు సల్ఫేట్ ను 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి.

**మిరప :** మిరపలో సాలు తోటలకై  అగష్టు రెండో వారం వరకు విత్తనాన్ని ఎదబెట్టుకోవచ్చు. జులై లో ఎదబెట్టిన సాలు తోటల్లో ఒత్తు నారు  పీకి, పాదుల మధ్య 30- 45 సెం.మీ. దూరం ఉండేటట్లు చూడాలి. మొదటి దఫా ఎరువులను(65 కిలోల యూరియా, 20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్) వేయాలి. ఆరువారాల  వయస్సుగల నారును ప్రధాన పొలంలో నాటలి. సూటి రకాలైతే పాదుకు రెండు మొక్కలు, సంకర రకాలైతే పాదుకుఒక మొక్క చొప్పున నాటలి. సాళ్ళ మధ్య 75 సెం. మీ. పాదుల మధ్య 30-45 సెం. మీ. ఎడం

ఉండే టట్లు చూడాలి. నాటాడానికి 10 రోజుల ముందే పొలం చుట్టూ 2-3 వరుస ల్లో జొన్న/ మొక్క జొన్నను రక్షక పంటగా విత్తుకోవాలి. పొలంలో అక్కడక్కడ ఆముదం, బంతి మొక్కలను ఆకర్షక పంటలుగా వేయాలి. నారువేర్లను 10 లీ. నీటికి 5 మీ.లీ. ఇమిడాక్లోప్రిడ్+10 గ్రా. కార్బెండాజిమ్ కలిపిన మందు ద్రావణం లో 20 నిమిషాలు ముంచి నాటుకోవాలి. నారుమళ్లలో, ఎదబెట్టిన పొలాల్లో నారుకుళ్ళు, కోయనోఫోరా ఎండుతెగులు నివారణకు 10 లీటర్ల నీటికి 30 గ్రా. కాఫర్ ఆక్సీక్లోరైడ్ + 1 గ్రా. స్ట్రేప్టోసైక్లిన్ చొప్పున కలిపి పిచికారి చేయాలి.

Sd/- L.Venkat ram Reddy
Director of Horticulture

//f.b.o//

Dy.Director of Horticulture